ఆన్‌లైన్ నమోదుకు ఆపరేటర్ల కొరత

- దరఖాస్తులు 1.64 లక్షలు.. గడువు ఐదు రోజులు
- జోన్ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియ

చందానగర్ సర్కిల్ పరిధిలో ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న జడ్సీ స్నేహ శబరీష్, డీసీ

మియాపూర్, జనవరి 8 : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. అయితే వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ ప్రక్రియపై ఇక్కడి జోనల్ అధికారులు సీరియస్‌గా దృష్టి సారించారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే చర్యలను సైతం ప్రారంభించారు. ప్రధానంగా వీటి ఆన్‌లైన్ నమోదుకు స్వల్ప సమయమే ఉండటం..ఆపరేటర్ల కొరత వేధిస్తుండటంతో సకాలంలో పూర్తవుతాయా? అన్న ఆందోళన కింది స్థాయి అధికారులలో నెలకొన్నది. వాస్తవానికి జోన్ పరిధిలోని నాలు సర్కిళ్లలో కలిపి మొత్తం 200 వరకు ఆపరేటర్లున్నట్లు అధికారులు అంచనా వేసినప్పటికీ తొలి రోజు సగం మంది వరకే విధులకు హాజరవటం.. దరఖాస్తులు లక్షల్లో ఉండటంతో గడువులోగా లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలన్న సంశయం అధికారులలో నెలకొన్నది. డిసెంబరు 31 నుంచి జనవరి 6వ తేదీ వరకు శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా నాలుగు సర్కిళ్లలో కలిపి ఆరు గ్యారంటీల కోసం 1.64 లక్షల దరఖాస్తులు అధికారులకు అందాయి. వీటిలో ఎక్కువ మొత్తం పెన్షన్‌వే ఉన్నాయి. వీటిని సంక్రాంతి పండుగలోగా ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. శేరిలింగంపల్లికి కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ ఐఏఎస్ అధికారిణి స్నేహ శబరీష్ వీటిపై సీరియస్‌గా దృష్టి సారించారు. జోన్ వ్యాప్తంగా ఆపరేటర్ల సంఖ్యను తెప్పించారు. 200 వరకు వారి సంఖ్య ఉండగా.. రోజుకు 8 వేల చొప్పున సంక్రాంతి లోగానే ఆన్‌లైన్ పూర్తి చేయాలని క్షేత్రస్థాయిలో డీసీలను ఆదేశించారు. అయితే కంప్యూటర్ ఆపరేటర్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాకపోవటంతో.. దరఖాస్తుల ఆన్‌లైన్ మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. చందానగర్ సర్కిల్‌లో లైట్ హౌజ్ కార్పొరేషన్ ఫెడరేషన్‌లో తగు కంప్యూటర్లు, ఆపరేటర్లు అందుబాటులో ఉండటంతో కాస్త ప్రక్రియ వేగంగా సాగుతున్నది. మిగిలిసిన సర్కిళ్లలోనూ ఆపరేటర్లను సేకరించే పనిలో అధికారులున్నారు. ప్రయివేటు వారికి ఈ ప్రక్రియను అప్పగించిన నేపథ్యంలో.. ఫోన్లు చేసి మరీ ఆపరేటర్లను ఆన్‌లైన్ నమోదుకు రావాలని అభ్యర్థిస్తున్నారు. అయితే అనుకున్న గడువులోగా దరఖాస్తుల ఆన్‌లైన్ ముగిస్తామన్న భరోసాను అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ వేగవంతం చేయాలి

జడ్సీ స్నేహ శబరీష్

మియాపూర్, జనవరి 8 : ప్రజాపాలనలో జోన్ వ్యాప్తంగా అందిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. తగినంత మంది ఆపరేటర్లు, కంప్యూటర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసుకుని సకాలంలో పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ పురోగతి శేరిలింగంపల్లి డీసీ రజనీకాంత్‌రెడ్డితో సోమవారం తన కార్యాలయంలో జడ్సీ సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ నమోదు ఎంతవరకు వచ్చిందని, ఎన్ని దరఖాస్తులు పూర్తి చేసారని అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే ఆపరేటర్లను ప్రయివేటు సంస్థల నుంచి సేకరించి ప్రక్రియను చేపట్టాలన్నారు. జోన్‌లో 1.64 లక్షల మేర దరఖాస్తులు అందినట్లు రెండు రోజులుగా 15 వేలకు పైగా ఆన్‌లైన్ పూర్తయినట్లు జడ్సీ స్నేహ పేర్కొన్నారు. డీసీలు ఎప్పటికప్పుడు ఈ ప్రక్రియ పురోగతిని తెలుసుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. జోన్ వ్యాప్తంగా నాలుగు సర్కిళ్లలో ఉన్న కంప్యూటర్ ఆపరేటర్లందరూ విధిగా ఆన్‌లైన్ నమోదులో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని జడ్సీ సూచించారు.

- శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ అధికారిణి స్నేహ శబరీష్‌ను జోన్‌లోని ప్రణాళికా విభాగం సీపీ మల్లికార్జున్, ఇంజినీరింగ్ ఎస్ఈ శంకర్, బయో డైవర్సిటీ డీడీ అనీల్, వెటర్నరీ డీడీ విల్సన్‌ల నేతృత్వంలోని ఆయా విభాగాల అధికారులు ఆమె ఛాంబర్‌లో సిబ్బంది మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

నూతన జడ్సీ స్నేహ శబరీష్‌కు మొక్క అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న జోన్ సీపీ మల్లికార్జున్, ఏసీపీలు సురేందర్‌రెడ్డి, ఖుద్దూస్, గణపతి

కూకట్‌పల్లిజోన్‌లో ప్రజావాణికి 20 ఫిర్యాదులు

కూకట్‌పల్లి జోన్ ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జడ్సీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ/ కుత్బుల్లాపూర్/ దుండిగల్, జనవరి 8 : కూకట్‌పల్లి జోనల్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణిలో 20 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు. సోమవారం కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. జోన్ పరిధిలోని మూసాపేట సర్కిల్‌లో 2, కూకట్‌పల్లి సర్కిల్‌లో 1, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో 1, గాజులరామారం సర్కిల్‌లో 6, అల్వాల్ సర్కిల్‌లో 1, కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో 9 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఆయా ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు.

మియాపూర్‌లో

అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఇక్కడి శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి సోమవారం పునఃప్రారంభమైంది. మొత్తం జోన్ వ్యాప్తంగా 15 దరఖాస్తులు అధికారులకు అందాయి. గరిష్టంగా చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 12 దరఖాస్తులు వచ్చినట్లు డీసీ వంశీకృష్ణ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో 3 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జడ్సీ స్నేహ శబరీష్ డీసీలను ఆదేశించారు. జోనల్ కార్యాలయంలో ఉదయం 11.15 నుంచి 12.15 గంటల వరకు జడ్సీ తన ఛాంబర్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ దరఖాస్తు దారులెవరూ రాలేదు.

కుత్బుల్లాపూర్

ప్రజావాణి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్-గాజులరామారం జంట సర్కిళ్ల పరిధి స్పందన కరువైంది. అధికారుల ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో మొదటి రోజు బోసిపోయింది. ఉదయం 11.30 గంటలకు ఆలస్యంగా ప్రారంభమైంది. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆరు అర్జీలు రాగా వాటిలో ఇంజినీరింగ్‌లో 1, టౌన్‌ప్లానింగ్‌లో 2, యూబీడీలో 1, ఎలక్ట్రికల్‌లో 1, షానిటేషన్‌లో 1 చొప్పున సమస్యలపై ఫిర్యాదులు అందాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో శానిటేషన్‌లో 1 ఫిర్యాదు అందింది.

చెత్త డంపింగ్ కేంద్రాన్ని తరలించాలి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని సర్వేనంబర్186లోని డంపింగ్‌యార్డును తరలించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ నేతలు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. డంపింగ్ యార్డు కారణంగా శ్రీసాయినగర్, జర్నలిస్టు కాలనీ వాసులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా చెత్త బండి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ఉమా మహేశ్, బాచుపల్లి మండల కార్యదర్శి పాల బిందెల శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జగదీశ్వర్‌గౌడ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదల ఇండ్ల పట్టాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ సహా పలు అంశాలను ఆయన సీఎంతో చర్చించారు.

- మియాపూర్, జనవరి 8

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మాదాపూర్, జనవరి 8: కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో ఎస్‌బీఆర్ యూత్ ఇండియన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ విచ్చేసి నిర్వాహకులతో కలిసి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఈసిజి, ఎత్తు, బరువు, షుగర్, బీపీ, థైరాయిడ్ పరీక్షలను చేశారు.

డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తా..

డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో సోమవారం ఆ పార్టీ నాయకులతో కలిసి డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, గోపాల్ నాయక్, క్రిష్, వెంకటేశ్, ప్రసాద్, వినయ్ ఉన్నారు.

జడ్సీ అభిలాషకు శుభాకాంక్షల వెల్లువ

జడ్సీ అభిలాష అభినవ్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం దంపతులు, ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, హైదర్‌నగర్ కార్పొరేటర్ నాగ్నె శ్రీనివాస్‌రావు

కూకట్‌పల్లి జడ్సీ అభిలాష అభినవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, శిరీషాబాబూరావు, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, సబీహాబేగం, మాజీ కార్పొరేటర్ బాబూరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ/బాలానగర్/అల్లాపూర్, మియాపూర్ జనవరి 8 : కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న అభిలాష అభినవ్‌ను పలువురు కార్పొరేటర్లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం మూసాపేటలోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఆమెను కలిసి బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌లు వేర్వేరుగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కేపీహెచ్‌బీ కాలనీ

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అభిలాష అభినవ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జడ్సీ ఆఫీస్‌లో కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీషాబాబూరావు, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయా డివిజన్ల పరిధిలో ప్రజా సమస్యలను జడ్సీ దృష్టికి తీసుకెళ్లారు.

మన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలి: ఎమ్మెల్యే గాంధీ

విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, జనవరి 8: గ్రామీణ ప్రాంతాలను తలపించేలా మాతృశ్రీ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సంక్రాంతి సంబురాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్‌లో సోమవారం ఘనంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరయ్యారు.

అనంతరం భోగి మంటలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనీల్ కావూరి, నాగరాజు, వాసు, విజయ్, కిరణ్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వనభోజన కార్యక్రమంలో బోజనాలు చేస్తున్న కూకట్‌పల్లి డిపో ఉద్యోగులు

కూకట్‌పల్లి డిపోలో వనభోజనాలు

బాలానగర్, జనవరి 8 : కూకట్‌పల్లి డిపోలో వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం డిపో ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో డిపోకు చెందిన ఉద్యోగులందరూ హాజరయ్యారు. ఈ వనభోజన కార్యక్రమంలో ఉద్యోగులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్, నెహ్రూనగర్‌లో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాటర్ మేనేజర్ అభిషేక్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజుయాదవ్, రాజేశ్వరమ్మ, పర్వీన్ బేగం, గోపాల్, పద్మారావు, రవీందర్, లక్ష్మణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

- మియాపూర్, జనవరి 8

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో చోరీకి యత్నం

మూసాపేట, జనవరి8: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నం చేశారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసాపేటలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తాళాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి చోరీకి యత్నించారు. సబ్ రిజిస్ట్రార్ విజయ్ ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి సీఐ కృష్ణమోహన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫతేనగర్ అభివృద్ధికి ప్రాధాన్యత

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, జనవరి 8 : ఫతేనగర్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ పవన్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జీడిమెట్ల, జనవరి 8: సుభాష్‌నగర్‌లోని ఓ ఇంట్లో జూదం ఆడుతున్న సమాచారంతో సోమవారం పోలీసులు దాడిచేసి 19మందిని అరెస్ట్‌చేసి రూ.1.7లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

బ్యాంకుకాలనీలో సాయిబాబా ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సన్మానించిన కాలనీ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, కాలనీవాసులు

కుత్బుల్లాపూర్, జనవరి 8: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలో వెన్నెలగడ్డ, దుర్గాఎస్టేట్స్, వసంత విహార్, హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీ, బ్యాంకు కాలనీ, వెంకటేశ్వరనగర్, రాఘవేంద్రకాలనీ, వెంకటేశ్వరనగర్ కాలనీ వెస్ట్, గణేశ్ హౌసింగ్ సొసైటీలో కృతజ్ఞత యాత్రలో భాగంగా పర్యటించి కాలనీవాసులకు, సంక్షేమ సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ లవాసులు, పార్టీ నేతలు జి.సుధాకర్‌గౌడ్, కృష్ణగౌడ్, పివి.మూర్తి, రమేశ్, మోహన్‌రావు, సిద్దిరాములు పాల్గొన్నారు.

మాదాపూర్ డీసీపీగా వినీత్ బాధ్యతల స్వీకరణ

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ జోన్ డీసీపీగా ఐపీఎస్ అధికారి డాక్టర్ జి. వినీత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోన్ ఏడీసీపీ నంద్యాల నర్సింహారెడ్డి, ఏసీపీలు, సీఐలు నూతన డీసీపీ వినీత్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

- మియాపూర్, జనవరి 8

ఎమ్మెల్సీని కలిసిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి,బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

దుండిగల్,జనవరి8: ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల నాయకులు, ప్రజలు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. తన జన్మదినం రోజు నుంచి అందుబాటులో లేకుండా పోయిన ఎమ్మెల్సీరాజును కలిసేందుకు పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నేతలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు క్యూకట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

దుండిగల్,జనవరి 8: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయమని కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన సంక్షేమసంఘాల ప్రతినిధులు, ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద కృష్ణను మర్యాదపూర్వకంగామర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

నిజాంపేట్ కార్పొరేషన్‌కు మరోసారి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు

దుండిగల్, జనవరి 8: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మరోసారి స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డుకు ఎంపికైంది. గతంలో నవంబర్ 2021లో తొలిసారి ఈ అవార్డును దక్కించుకున్న నిజాంపేట్ కార్పొరేషన్ 2023 ఏడాదికి సైతం ఎంపికైంది. ఇందుకు సంబంధించి భారతప్రభుత్వ హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వశాఖ సోమవారం విడుదల జాబితాలో నిజాంపేట్ కార్పొరేషన్ పేరును ప్రకటించింది. కాగా ఈ నెల 11వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణారావుతో కలిసి ఈ అవార్డును అందుకోనున్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పించే ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును అందజేస్తుంది.

మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 8 : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్‌రెడ్డి, కొప్పిశెట్టి దినేశ్‌కుమార్, దిండి అరవింద్‌రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అనీల్‌రెడ్డి, రాజు, కృష్ణ, నయీమ్, అల్లాఉద్దీన్, రజిత, నాగమణి, సంధ్య తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 8: పీఆర్‌టీయూ శేరిలింగంపల్లి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్ సోమవారం గచ్చిబౌలి ప్రభుత్వ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ ప్రతినిధులు గోవర్ధన్ యాదవ్, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎంఈవో వెంకటయ్య, రాజశేఖర్‌రెడ్డి, రిహానా, హన్మంతు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేస్తున్న కట్టా నరసింగరావు తదితరులు

గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతలు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 8 : గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో ఇంటింటికి తిరుగుతూ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, మహేశ్, శంకర్, వెంకట్రావ్, శోభ తదితరులున్నారు.

రంగారెడ్డి జిల్లా దవాఖానలో కొవిడ్ పరీక్షలు

కొండాపూర్, జనవరి 8: కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా ఏరియా దవాఖానలో కొవిడ్ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం జనరల్ ల్యాబ్ పరీక్షలు 1204, రాపిడ్ కొవిడ్ పరీక్షలు 26 మంది చేయించుకోగా రాపిడ్ కొవిడ్ పాజిటివ్ 1 కాగా ఆర్‌టీసీపీఆర్ పరీక్షలు 4 చేయించుకున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి తెలిపారు.

MLR INSTITUTE OF TECHNOLOGY

అంతర్జాతీయస్థాయి కాన్ఫరెన్స్‌లో సత్తా చాటిన 'ఎంఎల్ఆర్ఐటీ'

దుండిగల్, జనవరి 8: దుండిగల్‌లోని మల్లారెడ్డి లక్ష్మన్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలకు చెందిన ఐక్యూఏసీ బృందం సత్తాచాటింది. కర్ణాటక రాష్ట్రం,హుబ్బలీలోని 'కేఎల్ఈ టెక్నాలజికల్ యూనివర్సిటీ'లో జనవరి 2వ తేదినుంచి 4వ తేది వరకు 'ఇంజినీరింగ్ ఎడ్యూకేషన్ ఇన్ ట్రాన్స్‌ఫార్మేషన్'పై నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి సదస్సులో పాల్గొన్న కళాశాల ఐక్యూఏసీ హెడ్ డా.వి.రాధికాదేవి, సభ్యులు డా.పి.ప్రమోద్‌కుమార్,డా.రాజన్ సింగ్,డా.అరవింద్ కోలాలు 'బోధన, అభ్యాసం' అనే అంశంపై రెండు పరిశోధనా పత్రాలతో పాటు పాలసీ అండ్ అడ్మిన్‌స్టేటివ్ సపోర్ట్ వంటి పరిశోధన పత్రాలు సమర్పించగా నిర్వాహకులచే ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ కళాశాల సెక్రెటరీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి.. ఐక్యూఏసీ బృందాన్ని, విద్యార్థులను ఒక ప్రకటనలో అభినందించారు.

అయ్యప్పస్వామి ఆలయం పదునెట్టాంబడి 18 పంచలోహా మెట్ల నిర్మాణానికి విరాళం అందజేస్తున్న అనుమోలు శ్రీనివాస్‌రావు

అయ్యప్పస్వామి ఆలయం మెట్ల నిర్మాణానికి విరాళం

దుండిగల్,జనవరి 8: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, శ్రీనివాసనగర్ కా